Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 209 | Friday : 25.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :209 | శుక్రవారం 25 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను


సంప్రదించండి సెల్ : 9440815774



## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు

- పేల్చేసిన భారత భద్రతా బలగాలు
- ఈ ఆపరేషన్‌లో అదుపులోకి మొత్తం ఆరు డ్రోన్లు
- వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజీఐ మావిక్ డ్రోన్‌లు
- భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బ

# రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం



- తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు
- కొత్తగా రాష్ట్ర నూర్ బాషా/దూదేకుల ఆర్థిక సంస్థ ఏర్పాటు
- విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టు టెండర్ల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్
- మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి


**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో రూ. 80 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. భవిష్యత్తులో పెట్టుబడిదారులు అందరికీ అంతిమ గమ్యస్థానం ఆంధ్రప్రదేశ్ అయ్యే విధంగా విదానాలు తీసుకురావడం, అందుకు అనుగుణంగా వచ్చిన పెట్టుబడులకు ప్రతిపాదనలకు ఆమోద ముద్రవేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ - మిగతా3లో



## మద్యం స్కామ్ వెనుక ఉన్న కుట్ర కోణాలు వెలికి తీయాలి

- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు షర్మిల. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారు.
- ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారు.



### భారత్-యూకే మధ్య కీలక ట్రేడ్ డీల్

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు
- ఇండియా, ఇంగ్లాండ్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం
- భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు
- ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుంది

## నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?

- "మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది
- దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం
- విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం?
- ద ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ ప్రకటన




# రాష్ట్రంలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి



- అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం ఆదేశాలు
- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి
- భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి
- ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలో ఉన్న ఆయన సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండిపోయి వరద ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, - మిగతా3లో



## నాలుగోరోజూ సాగని చర్చ..

- ఉభయ సభలు వాయిదా
- ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గందరగోళం పరిస్థితులు
- బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన
- విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం

## అభిమానమా?.. ఉన్మాదమా..?



- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి
- పోలీస్ వ్యవస్థను దారుణంగా నిర్వీర్యం చేశారు
- కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నియంతృత్వంతో కూడిన రాచరిక పాలన నడుస్తోంది
- రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి.
- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి



### మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్..

## పోలీసుల నోటీసులు

మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం

అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు

ఈ మేరకు మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి నివాసంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిట్లు జోరుగా ప్రచారం

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!



- సుక్మా జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులు
- 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారు
- 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారు

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై24:**
కుప్పం పట్టణం షికారి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు మాజీ ఎంపీటీసీ కృష్ణన్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్‌లు క్రీడా సామగ్రిని వితరణగా అందజేశారు. దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గత కొంతకాలం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు షికారి కాలనీ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల అవసరాలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకొని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇప్పటికే పాఠశాల ఆవరణలో శుభ్రపరచడం వంటి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. అలాగే విద్యార్థులను క్రీడల వైపు మళ్లించే క్రమంలో సుమారు పదివేల రూపాయల విలువ చేసే క్రీడా సామగ్రిని వితరణగా అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సైతం పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. అనంతరం దాతలు కాసేపు వాలీబాల్ ఆడుతూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వేలు, తిరుమగళ్, ఆర్ముగం, ఇమ్రాన్, ఇర్ఫాన్, లోకేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.ం

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నేతలు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24:**
కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట పరిధిలో ని13,14,15,వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కొత్తపేట ఇన్చార్జ్ అప్పు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ క్లస్టర్ కో ఇన్చార్జ్ తిరుమగల్ పాల్గొ న్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధికలిగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కారపత్రాలు పంపిణీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణ, హరినాథ్ గౌడ్, ఇమ్రాన్, ఆర్ముగం, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ‘నోవా ఎయిర్’ తో శ్రీసిటీ ఒప్పందం

### పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు

### అత్యుత్తమ మౌళిక వసతుల కల్పనలో మరో ముందడుగు




**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24:**
పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీమరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో శ్రీసిటీ ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు, నోవా ఎయిర్ సంస్థ స్వంతంగా పైప్‌లైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది. పారిశ్రామికవాడ అంతటా సమర్థవంత మైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూరు చేసింది. కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది. శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే మా ప్రయాణంలో నోవా ఎయిర్‌తో ఈ భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండిసీఈఓ గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు. యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాలలోని పారిశ్రామి కపార్కులలో సర్వ సాధారణమైనది కాగా, భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే మొదటిసారి కావచ్చని వ్యాఖ్యానించారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కారాలను అందించడానికి, ఉత్పాద కతను పెంచడానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియ పరిశ్రమల అవసరాలను తీర్చడంలో విశేషంగా ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ పెట్టుబడులకు శ్రీసిటీని మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు దోహదకారిగా మారుతుందని చెప్పొచ్చు.

# ఈ క్రాప్ నమోదు కోసం వ్యవసాయశాఖలో సిబ్బంది కొరత తీర్చండి



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై24:**
టీడీపీ అధ్యక్షుడు పిన్నమరెడ్డి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏవో గౌరీకి విన్నవించిన రైతులు వ్యవసాయశాఖలో ఖాళీగా ఉన్న సిబ్బంది కొరతను భర్తీ చేసి ఈ క్రాప్ నమోదును చేపట్టాలని టీడీపీ మండల అధ్యక్షుడు పిన్నమరెడ్డి యుగంధర్ రెడ్డి సీఎల్ ఎన్ పల్లి మాజీ సర్పంచ్ రవిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఏవో గౌరీకి విన్న వించారు.ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది కొరత వల్ల ఈ క్రాప్ నమోదు చేయలేని పరిస్తితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని దీనివల్ల రైతులు అదనంగా బస్తాకు రూ.300 వరకు ఆదాయం వస్తుందని అన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకొని పక్షంలో రైతులకు గిట్టుబాటు ధర లభించక రైతులు నష్ట పోతారని అన్నారు. కావున ఈ క్రాప్ నమోదు చేయడానికి సిబ్బందిని భర్తీ చేయాలని ఏవో గౌరీకి విన్నవించారు.దీనిపై ఏవో గౌరీ ఈ విషయాన్ని సత్యవేడు ఏడి, జిల్లా పీడీ కి ఫోన్ లో వారి దృష్టికి తీసుకురాగా.. త్వరలోనే భర్తీ చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# చిత్తూరు జిల్లా పోలీసు వారిచే “స్లో మోటార్ సైకిల్ రైడింగ్” పోటీలు

## ఈ నెల 27వ తేదీ ఆదివారం నాడు నిర్వహణ - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు.

**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24:**
మోటార్ సైకిల్ నడుపువారిలో సహనాన్ని, మోటార్ సైకిల్ ను బ్యాలెన్స్ చేయు సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం. కొరకు 100 మీటర్ల స్లో మోటార్ సైకిల్ రైడింగ్ పోటీలు ఈనెల 27వతేదీనఅనగా ఆదివారంనాడు చిత్తూరు సాయుధదళం కార్యాలయ మైదానంలో నిర్వహించనున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలకు దరఖాస్తులు చేయాలనుకునే వారు ఈ నెల 26వ తేదీ శనివారం వరకు చేసుకొని ఈ పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. కావున దర ఖాస్తు చేయదలచిన వారు కింద తెలిపిన లింక్ పై క్లిక్ చేసి నమోదు చేసుకోవచ్చు.
https://forms.gle/NmxCVGggyo6eUkSn7



**విధానం:-** 100 మీటర్స్ దూరాన్ని ఉపయోగించుకొని స్టార్టింగ్ లైన్ నుండి ఎండింగ్ లైన్ వరకు గల దూరాన్ని కాలు కింద మోపకుండా చిట్టచివర ఎవ రైతే లైన్ ను టచ్ చేస్తారో వారిని ఆ రౌండ్ విన్నర్ గా పరిగణిస్తారు.ప్రతి బ్యాచ్ లో కొంత మందిని అనుమతించి పోటీలు నిర్వహిస్తారు. మొదటి రౌండ్ అన్ని బ్యాచ్ లలో విన్నర్ రెండవ రౌండ్ కు క్వాలిఫై అవుతారు,రెండవ రౌండ్లో క్వాలిఫై అయి న వారు మూడవ రౌండ్ లోకి ప్రవేశిస్తారు, వచ్చిన పోటీదారుల సంఖ్యను బట్టి రౌండ్ల యొక్కసంఖ్య నిర్ధారించబడుతుంది,ఇలా చివరి రౌండ్ లో పోటీపడి ఒకటి,రెండు, మూడుస్థానాల్లో గెలుపొందిన వారికీ వరు సగా 20,000 రూపాయలు,15,000 రూపాయలు,10,000 రూపాయలు చొప్పున బహుమతిగా ప్రధానం చేయబడుతుంది.

**అర్హతలు:-** 18 సంవత్సరాలు పూర్తి అయి ఉండి,సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి న స్త్రీ,పురుషులు ఇరువురు అర్హులు, వాహనానికి సంబంధించిన సరైన రికార్డ్స్ కలిగి ఉండవలెను .వాహనము పని సామర్థ్యం కలిగి ఉండవలెను, హెల్మెట్ ధరించడం తప్పనిసరి,ఇతరత్రా అనగా రియర్ సైడ్ మిర్రర్స్,హెడ్ లైట్, మోటార్ సైకిల్ పై ఎటువంటి పెండింగ్ చలానాలు ఉండకూడదు. **గమనిక :-** LLR కలిగి ఉన్న వారిని అనుమతించబడదు.

# రెడ్డి సంఘం మీడియేటర్స్ ఆత్మీయ సమావేశం విజయవంతం

**ఒంగోలు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24:**
ఒంగోలు పట్టణంలోని రెడ్డీస్ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ అసోసియేషన్ వారి సమక్షంలో జరిగిన ఆత్మీయ సమావేశం విజయవంతంగా పయనించింది, సమావేశం జరిగిన ప్రదేశం ఒంగోలు పట్టణంలోనే ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆర్య వైశ్య భవనం పొట్టి శ్రీరాములు అతిథి గృహం కర్నూలు రోడ్డు మౌర్య హొటల్ ఎదురుగా ఉన్న ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది, ఓన్లీ రెడ్డీస్ సంబంధాలు కుదిరిస్తున్న వధువు వరునికే వివాహం చేస్తున్న మీడియేటర్స్ 70 మంది పైగా హాజరు కావడంతో విజయవంతం వైపు కొనసాగింది, వర్షం ప్రభావంతో ఇంకా సగభాగం మీడియేటర్స్ హాజరు కాలేక పోయారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సమావేశం సాయంకాలం నాలుగు గంటల వరకు కొనసాగింది, సమావేశానికి విచ్చేసిన వారందరికీ ఉదయం కాఫీ టిఫిన్లు, మధ్యాహ్నం భోజనాలు చాలా బాగా అరేంజ్మెంట్ చేయడంతో ప్రతి ఒక్కరూ సంతోషపడ్డారు, దూర ప్రాంతాల నుండి వచ్చేసిన వారికి ఉచితంగా రూములు కూడా అరేంజ్మెంట్ చేయడం ఆనందదాయకం, కార్యక్రమానికి విచ్చేసిన రెడ్డి సంఘం పెద్దలు, ఎల్, వెంకటరెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు, కర్నూలు దార హరినాథ్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్, నెల్లూరు జాయింట్



సెక్రెటరీ పోకూరి విజయభాస్కర్ రెడ్డి, ఒంగోలు కోశాధికారి, చాప రమణారెడ్డి, ముఖ్య సలహాదారులు నామాల అప్పిరెడ్డి, నంద్యాల నుండి విచ్చేసిన నాగేశ్వర్ రెడ్డి, ఉండేలా సుబ్బారెడ్డి, గుంటూరు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కర్నూలు జిల్లా రెడ్డి క్యాస్ట్ సంబంధాలు కుదురుస్తున్న మహిళ మీడియేటర్ ప్రమీల,, కొండా రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వీరితోపాటు ఇంకా కొన్ని జిల్లాల నుండి మహిళలు కూడా హాజరయ్యారు, ఇంకా రెడ్డీస్ సంఘంలో ఉన్న పెద్దలు ప్రసంగిస్తూ రెడ్డీస్ సంఘం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న సంబంధాలు కుదురు స్తున్న



మీడియేటర్స్ వధువు వరునికి వివాహ చేయడానికి చాలా పర్ఫెక్ట్‌గా చేస్తున్నారు, అదేవిధంగా ప్రజలలో ఉచిత సేవా కార్యక్రమాలు చేయాలని అనుకున్నాం, సంఘంలో కొనసాగుతూ ఉన్నప్పటికీ ఇంకా ముందుకు పోవాలని కట్టుబడి ఉన్నాం, సమావేశానికి ఫ్యామిలీతో విచ్చేసిన వారందరికీ కూడా సన్మానాలు చేయడం మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది, నెక్స్ట్ సమావేశం ఇంకా భారీగా చేయాలని సంఘం తరఫున నిర్ణయించారు, ఇంతటి ఘనంగా జరిగిన సమావేశం వివరాలు తెలియజేసిన అనంతపురం జిల్లా బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, ఏది ఏమైనా రెడ్డి సంఘంలో ఐకమత్యం చాలా బలంగా ఉందన్నారు.



# విద్యార్థులకు క్రీడా సామాగ్రి వితరణ

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24:**
కుప్పంపట్టణం షికారి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను క్రిడల వైపు నడిపించేలా కుప్పం పట్టణం కొత్తపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ కృష్ణన్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్‌లు క్రీడాసా మగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సమక్షంలో వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వేలు, తిరుమగళ్, ఆర్ముగం, ఇమ్రాన్, ఇర్ఫాన్, లోకేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పరిధిలో తనిఖీ

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 24:**
వెదురుకుప్పంమండలంలోని తిరుమల యపల్లె పంచాయితీలో జరుగుతున్న ఇంటింటికీ చెత్తసేకరణ కార్యక్రమంను, గ్రామపంచాయతీ పరిధిలో గల చేతి పంపుల పనితీరును, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల క్లోరినేషన్ ను,ఎస్ డబ్ల్యుపిసి పనితీరును మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ పురు షోత్తం మాట్లాడుతూ ఇంటింటికీ చెత్త సేకరణకి సంబంధించిన ఐవిఆర్ఎస్ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా, పారిశుధ్యం, ఇంటిటికీ చెత్తసేకరణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల దగ్గర పారిశుధ్య నిర్వహణ, ఎస్ డబ్ల్యు పిసి షెడ్‌లో వర్మి కంపోస్ట్ తయారీ, గ్రామ పంచాయతీ పరిధిలో చాలా రోజులుగా పట్టించుకోకుండా వదిలేసిన పాత వ్యర్థాలను తొలగించడం, చేతి పంపుల నిర్వహణ వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించవలసిందిగా పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాము, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంధి, హరిత తదితరులు పాల్గొన్నారు.



# పట్టణము ఆర్టిసి బస్టాండ్ రోడ్డు, డ్రైనేజీ కాలువల అభివృద్ధి

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 24:**
చిత్తూరు పట్టణ ముందు ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్ళు ప్రధాన రహదారి,డ్రైనేజీ కాలువలను చిత్తూరు ఎమ్మెల్యే అయినటువంటి శ్రీగురజాల జగన్మోహన్ కృషితో పున ప్రారంభించి అతివేగంగా అభి వృద్ధి దిశగా అడుగులు వేస్తూ ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన రహదారిని డ్రైనేజీ కాలువలను మరమ్మ త్తులు ప్రారంభించారు.

# పల్లకి సేవలు పాల్గొన్న సాఫ్ట్వేర్ యువకులు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 24:**
చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం పెరుమాళ్ళ పల్లి గ్రామంలో మండలాభిషేకం పూర్తయిన తర్వాత పల్లకి సేవలు పాల్గొన్న యువకులు మరియు సాఫ్ట్వేర్ యువకులందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు వారికి ధర్మకర్త కార్యనిర్వాహకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేసినారు.

### పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్టుపై

# శ్రీకాళహస్తిలో నిరసన జ్వాల




**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24:**
శ్రీకాళహస్తి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి అరెస్టు నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణం గాలిగోపురం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహంవద్ద నల్ల జెండాలతో నిరసన తెలియజేసిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మంచి మనిషి రాష్ట్ర అభివృద్ధి కొరకు ఢిల్లీలో చక్రంతిప్పు తూ జగనన్న తమ్ముడిగా రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మనిషిని తమరాజకీయ లబ్ధికోసం అరెస్టు చేయడం దారుణం. కూటమి కక్షపూర్విత రాజకీయాలు ఎల్లకాలం సాగవు. కూటమిఅరాచకాలపై ప్రజలు తిరగబడే కాలందగ్గర్లో ఉంది. మిధున్ రెడ్డి అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్రం మొత్తంతోడుగా ఉందని అన్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ మాటలను చంద్ర బాబు నాయుడు గుర్తు చేసుకోవాలని రానున్న రోజులలో కూటమికి డిపాజిట్లు కూడా రావని తెలిపారు.అలాగే ప్రశ్నిస్తాన ని వచ్చిన పవన్ కళ్యాణ్ ప్రజలను గాలికి వదిలేసి తన సినిమా రేట్లు దారుణంగా పెంచుకొని దీని కోసమే రాజకీయాలకు వచ్చానని చెప్పడం చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు.సీఎం చంద్రబాబు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు. లిక్కర్ స్కామ్ అనేదివట్టిఅభూతకల్పన.వైయస్ ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న జనాధలను చూసిఓర్వలేక అలా గే ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను డైవర్ట్ చేయడానికి కుట్రపన్ను తున్నారు. ఇప్పటివరకు మద్యం అక్రమ కేసులు అరెస్ట్ చేసిన మా పార్టీ నేతలకు ఎలాంటి ఆధారాలు చూపలేదు. మీరు పెట్టే అక్రమ కేసులకు పార్టీ నేతలు ఎవరు భయపడరు అన్నారు. మీరు ఈరోజు చేస్తున్న ప్రతి దానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నాం వాసుదేవ నాయుడు, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరీ కిషోర్ రెడ్డి, సంయు క్తకార్యదర్శి షేక్ సిరాజ్ భాష,ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్,తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తినియోజక వర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులుపఠాన్ ఫరీద్, మున్నా రాయల్,జయ శ్యామ్ రాయల్, కంఠ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24:**



పలమనేరు నియోజకవర్గం మండలం పత్తికొండ ఒక గుర్తు తెలియని వ్యక్త సుమారు 45 నుంచి 55 సం.ల వయసు ఉండి, బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్,ఎడమ కాలుకు నీ క్యాఫ్ ధరించి,అడ్డ పట్టీలు గల బ్లూ లుంగీ,పసుపు,నలుపు అడ్డగీతలు గల ఫుల్ షర్టు,ఒక తెల్లటి కట్ బనియన్, ఒక బ్లూ కలర్ టవల్ మరియు లుంగీతో పత్తికొండ గ్రామ ఫారెస్ట్‌లో సంద్ర చెట్టుకు ఉరివేసుకొని మరణించి ఉన్నాడు. శరీర ముపై ఎలాంటిగాయాలు లేవు. సమీప ములో ఒక ద్విచక్ర వాహనము దాని No.KA 07 S 3388 కలదు. ఇతని ఆచూకీ తెలిసినచో గంగవరం పోలీస్ స్టేషన్ నంద తలపవలెను పూర్తి వివరాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# మద్యం స్కామ్ వెనుక ఉన్న కుట్ర కోణాలు వెలికి తీయాలి

**విజయవాడ :** గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్దతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు షర్మిల. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు. కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ





జరగాలని డిమాండ్ చేశారు. చివరకు నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు సీఎం చంద్రబాబుకు సూచించారు.

నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల కుండబద్దలు కొట్టారు.

# రూ.80 వేల కోట్ల పెట్టు బడులకు ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

ఆమోదం కొరకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ విధానం వ్యాపార వేగాన్ని పెంచడంతో పాటు దేశీయ మరియు ప్రపంచ స్థాయిలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఎలక్ట్రానిక్స్ భాగాల పర్యావరణ వ్యవస్థని ఉత్తేజపరచనుంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టే ఎలక్ట్రానిక్ భాగాల తయారీ కంపెనీలు ముందస్తు ప్రోత్సాహకాలు, మ్యాచింగ్ ప్రోత్సాహకాలు, మధ్యంతర మద్దతు చర్యలు మరియు ప్రత్యేక క్లస్టర్‌లలో ప్లగ్%-%అండ్%-%ప్లే తయారీ సౌకర్యాలను పొందవచ్చు. మెగా ప్రాజెక్టులకు అనుకూలంగా ప్రోత్సాహకాలు మరియు రాయితీలను కూడా కంపెనీలు పొందవచ్చు. తిరుపతి సమీపంలోని శ్రీ సిటీ, కర్నూలు సమీపంలోని ఓర్వకల్, కొప్పర్తి మరియు హిందూపూర్ వంటి ప్రాంతాల్లో గణనీయంగా ఉద్యోగ కల్పనకు అవకాశం ఏర్పడ నుంది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సిపార్సు మేరకు విశాఖపట్నం జిల్లా మధురవాడ ఐటీ హిల్ నం.3 పై 3.6 ఎకరాల భూమిని ఎకరం రూ.1 కోటి చొప్పున మరియు పరదేసీపాలెం వద్ద 50 ఎకరాలను రూ.50 లక్షల చొప్పున %వీ%/ట. జీజ%ఎ% ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్‌కు ఆ్ఖఐఇ ద్వారా కేటాయించి తద్వారా రూ.16,466 కోట్ల పెట్టుబడులను మరియు 600 ఉద్యోగాలను కల్పించేందుకు ఐ.టి.ఇ. అండ్ సి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ వ్యూహాత్మక అభివద్ధి విశాఖపట్నంను కీలక డేటా హబ్‌గా స్థాపించి, టెక్నాలజీ ఆధారిత సంస్థలను ఆకర్షించి రాష్ట్ర సామర్థ్యాలను క్లౌడ్



కంప్యూటింగ్, డేటా స్టోరేజ్, డిజిటల్ సేవలలో మెరుగుపరుస్తుంది. విజయనగరం జిల్లా వంగార మండలం, అరసాడ గ్రామంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకై చేసిన అభ్యర్థనకు సంబంధించి ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనలకు ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కర్నూల్, నంద్యాల్ జిల్లాలలోని డోన్ పశ్చిమ ప్రాంతంలో 300 విండ్ పవర్ కెపాసిటీలను కేటాయించడం కోసం సవరించిన ప్రభుత్వ ఆదేశాలను సవరించి అనుమతినివ్వాలని రీన్యూ వ్యోమన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లా పాణ్యం మండలం, గోరకల్లు గ్రామంలోని గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్క్రింద 'శ్రీ నరసింహరాయ సాగర్ ప్రాజెక్ట్ (గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) రక్షణ పనులు' ఫేజ్%-%ఐ కోసం రూ.53.00 కోట్లకు పరిపాలనా ఆమోదానికై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్నటువంటి ఎపి నూర్ బాషా/దూదేకుల సంక్షేమం, అభివద్ధి సంస్థ స్థానంలో కొత్తగా 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ బాషా/దూదేకుల ఆర్థిక సంస్థ'ను నెలకొల్పుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖచేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. విశాఖపట్నం నగరంలోరూ.11,498 కోట్ల అంచనా వ్యయంతో 50%-%50 జాయింట్ వెంచర్ ప్రాతిపదికన చేపట్టనున్న మెట్రో రైలు ప్రాజెక్ట్ మొదటి దశ పనులకు సంబంధించి 40 శాతం వ్యయానికి సంబంధించిన పనులకు టెండర్లను ఆహ్వానించడానికి చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేస్%-%ఐ క్రింద రెండు కారిడార్లతో అనుమతి మంజూరు ప్రతిపాదన, రూ.10,118 కోట్ల అంచనా వ్యయంతో, 50:50 ప్రభుత్వ జాయింట్ వెంచర్ ఈక్విటీ ఫండింగ్ మోడల్ ప్రకారం, ప్రాజెక్టు ఖర్చులో 40 శాతం వరకు టెండరింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు సూత్రప్రాయ అంగీకారం తెలుపుతూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

# నాగం.. రాజకీయ సన్యాసం

**మహబూబ్ నగర్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో సీనియర్ మోస్ట్ నాయకుడు నాగం జనార్థనరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు సీఎం పోస్టు మినహా అన్ని పదవులు అనుభవించిన దిగ్గజం. అలాంటాయన రాజకీయ ప్రస్థానానికి ఫుల్ స్టాప్ పెట్టడానికి డిసైడ్ అయ్యారంట. ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన ఆయన.. తర్వాత పరిణామాలతో తీసుకున్న ఒక్క నిర్ణయంతో అధ:పాతళానికి వెళిపోయారు. నాటి నుండి ఎన్ని ప్రయత్నాలు చేసినా నాగంకు రాజకీయంగా ఏదీ కలిసి రాలేదు. ఇప్పుడు వైరాగ్యంతో రాజకీయాలకు రిటర్మెంట్ ప్రకటించాలని చూస్తున్నారంట.. తన స్థానంలో వారసుడ్ని తీసుకొచ్చేందుకు పొలిటికల్ కోచింగ్ మొదలుపెట్టారంట.. ఇంతకీ నాగం వారసుడు ఎవరు? నాగర్‌కర్నూల్ పేరు చెప్తే గుర్తుకొచ్చే నాగం జనార్ధన్‌రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అంటే నాగం అంటే.. నాగర్ కర్నూల్ అంటే నాగం అన్న రీతిలో, తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక వెలుగు వెలిగారు నాగం జనార్ధనరెడ్డి. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో నెంబరు టూగా ఉమ్మడి రాష్ట్రంలో గట్టిగానే చక్రం తిప్పారు ఆ సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా పనిచేసి చరిత్ర ఆయన సొంతం. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు సార్లు నాగం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడుమంత్రిగా పనిచేసిన నాగం జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాదించారు. చంద్రబాబుతో విభేదించి టీడీపీకి రాజీనామా. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా క్యాంపస్లో తనపై దాడి తర్వాత తెలంగాణా కోసం టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన రాజీనామా ఆమోదింప చేసుకోవడం కోసం అసెంబ్లీలో అప్పట్లో ఆయన చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఆ క్రమంలో తెలంగాణా నగారా స్థాపించి తెలంగాణా కోసం బలిదానాలు వద్దు కొట్లాడి తెచ్చుకుందామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి నాగర్ కర్నూల్ ఉప ఎన్నికల్లో స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం బీజేపీలో చేరారు. బీజేపీ ఆయనకు సముచిత ప్రాధాన్యత కల్పించింది. నాగంతో పాటు కుమారుడికి టికెట్ ఇచ్చిన బీజేపీ. నాగం జనార్ధనరెడ్డికి



2014 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ కేటాయించిన బీజేపీ ఆయన కుమారుడు నాగం శశిధర్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. అయితే ఆ ఎన్నికల్లో తండ్రి కొడుకులు ఇద్దరు పరాజయం పాలవ్వడంతో రాజకీయంగా ఆయన పతనం ప్రారంభమైందన్న అభిప్రాయం ఉంది. అయితే తర్వాత బీజేపీలో ఇమడలేక 2018 ఎన్నికల నాటికి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగం జనార్దన్‌రెడ్డి 2022 డిసెంబరు 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితురాలయ్యారు. నాగం జనార్ధన్ రెడ్డి 2023 ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించగా, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్టోబరు 31న తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తన స్థానంలో కుమారుడ్ని తీసుకురావడానికి నాగం సన్నాహాలు. వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలతో నాగం జనార్ధనరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పి తన కుమారుడిని తన ప్లేస్‌లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారంట.. నాగం వారసుడు శశిధర్‌రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. దాంతో డైరెక్ట్ ఎమ్మెల్యేగా కాకుండా లోకల్ లెవెల్ లో కుమారుడు పట్టు సాధిస్తే ఎమ్మెల్యేగా గెలవడం సునాయాసంగా అయితుందని నాగం భావిస్తున్నారంట. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డిని రంగాల్లోకి దింపేందుకు గ్రౌండ్ లెవెల్ లో సెట్ చేస్తున్నారట నాగం.. కౌన్సిలర్ గా గెలుపొందితే మున్సిపల్ చైర్మన్‌గా తన కుమారుని కూర్చోబెట్టడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారంట.. నాగర్ కర్నూల్ మున్సిపల్ పీఠం చేజిక్కించుకోవడానికే ఈసారి గులాబీ పార్టీ తరపున మున్సిపల్ ఎలక్షన్స్ భారం అంతా నాగం జనార్ధన్ రెడ్డే చూసుకుంటున్నారంట. మర్రి జనార్ధన్‌రెడ్డితో అండర్ స్టాండింగ్‌కు వచ్చిన నాగం. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పోటీ చేశారు.. ఆయన స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.. అనంతరం నియోజకవర్గంలో పర్యటనలు, పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉంటున్నారు.. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల వరకు తన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యారంట.. ఆ క్రమంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున అభ్యర్థులను దింపేందుకు నాగం ,మర్రి ఇద్దరు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారంటున్నారు. నాగర్ కర్నూల్ లో ఉన్న 24 వార్డులో సగం టికెట్ల మర్రి జనార్ధన్ రెడ్డి అనుచరులకు , సగం నాగం జనార్ధన్ రెడ్డి అనుచరులకు ఇచ్చేలా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారం

## రాష్ట్రంలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని చెప్పారు.

**గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు**

ముఖ్యంగా భారీ వర్షాల ప్రభావం ములుగుజిల్లా, మహబూబాబాద్ జిల్లాలపై కనిపిస్తోంది. ములుగు జిల్లాలోని ఒక్క వెంకటాపురం మండలంలోనే ఏకంగా 30 గంటల్లో 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైదంటే పరిస్దితి అర్థం చేసుకోవచ్చు.వెంకటాపురం, యాకన్నగూడెం వద్ద వాగు ఉధ్భతికి తాత్కాలికంగా రాళ్ల వాగుపై ఏర్పాటు చేసుకున్న రోడ్డు కొట్టుకుపోవడంతో భద్రాచలం , ములుగు జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తప్పని సరి పరిస్దితి?లో భద్రాచలం వెళ్లాల్సిన వారిని ఏటూరు నాగారం, మణుగూరు మీదుగా భద్రాచలం పంపుతున్నారు. ఇదిలా ఉంటే భారీ వర్షాల ప్రభావంతో వెంకటాపురం, మల్లాపురం గ్రామాల మధ్య ఉన్న వంతెన పూర్తిగా మునిగిపోవడంతో మల్లాపురం, రాచపల్లి, కర్రివాగు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇదిలా ఉంటే మహబూబాబాద్ జిల్లాలో మున్నేరు వాగు, పాకాల వాగులు ఉప్పొంగుతున్నాయి. కొత్తగూడెం మండలంలోని గాదేవాగు, గుంజేడుతోపు, గూర్కాపల్లి వాగు , కొత్తపల్లి వాగులు ఉప్పొంగుతున్నాయి. దీంతో ఆదిలక్ష్మీపురం,తిమ్మాపురం ,ముంద్రాయి గూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గార్ల రాంపూర్ వద్ద మున్నేరు వాగు రోడ్లను ముంచెత్తి ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో రాంపురం, గ్రాండాతి మడుగు, మధ్యవంచ, కొత్త తాండా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. తెలంగాణవ్యాప్తంగా దంచికొడుతున్న వార్షాల ప్రభావం ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, పాతవరంగల్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలను అతలాకుతలం చేస్తోంది. భారీ వర్షాల ప్రభావంతో ములుగు జిల్లా మంగపేటలో 30 ఇళ్లు మునిగిపోయాయి. మంగపేట, ఏటూరినాగరం, గోవిందరావుపేట మండలాల్లో 20 సెంటిమీటర్లకు తక్కువ కాకుండా వర్షపాతం నమోదవుతోంది. మంగపేట మండలోని మల్లూరు అత్తచెరువుకు గండిపడటంతో చెరువు పరిసర ప్రాంతాల్లో 40కిపైగా ఇళ్లు మునిగిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలోని మానేరువాగు ఉప్పొంగడంతో ఏకంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గ్రామాల నుంచి ప్రతీ నిత్యం 6వేల మందికిపైగా మానేరు వాగు మీదుగా ప్రయాణం చేస్తుంటారు. ఇప్పుడు ఇళ్లు దాటి బయటకు రాలేని పరిస్దితి ఈ గ్రామాల్లో నెలకొంది. ఇదిలా ఉంటే తెలంగాణలో ఇతర జిల్లాల పరిస్థితి కూడా దారుణంగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. అత్యవసర సమయంలో కూడా అంబులెన్స్‌లు రోడ్లపై నడిపే పరిస్దితిలేదు. నగరంలోని రోడ్లపై నడవాలంటే మునిగేపోయేంతలా ఉంది. రోడ్ల ప్రక్కన ఉన్న ఇళ్లలోని సామాన్లు వరదలో కొట్టుకుపోయాయి.వర్షాలు మరో మూడు రోజులు కొనసాగుతుండటంతో ఉత్తర ఈశాన్య జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.ఆయా జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ముంపు ప్రాంతాలలో పర్యటించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి సీతక్క, వాగులు పొంగుతున్న ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాలలో మంత్రులు పర్యటించి పరిస్దితి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఇదిలా ఉంటే గూడురులోని భీమునిపాదం, భయ్యారంలోని జలధార జలపాతం వద్ద పర్యాటకులను ఆకట్టుకునేలా జలపాతం ఉప్పొంగడంతో సందడి వాతావరం నెలకొంది.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్.. పోలీసుల నోటీసులు

**మేడ్చల్:** కొంపల్లిలో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కుమారుడు సీహెచ్ భద్రారెడ్డి రాజభవనంపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు ఇవాళ (గురువారం, జులై24) సోదాలు నిర్వహించినట్లు వదంతులు గుప్పుమన్నాయి. మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం జరిగింది. అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు వచ్చాయి. ఈ మేరకు మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి నివాసంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఆన్‌లైన్, నగదు రూపంలో ఇటీవల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి భద్రారెడ్డి, కుటుంబ సభ్యులను ఐటీ అధికారులు ప్రశ్నించారని వదంతులు వచ్చాయి. ఈ సోదాల్లో ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారిని ఇంట్లోనే ఉండాలని సూచించినట్లు పుకార్లు వ్యాపించాయి. కాగా గతంలోనూ ఐటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తులపై సోదాలు నిర్వహించి లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారని వదంతులు వ్యాపించాయి. ముఖ్యంగా రెండ్రోజుల క్రితం భద్రారెడ్డి భార్య ప్రీతిరెడ్డి.. హైదరాబాద్‌లో బీజేపీ నాయకులను కలిశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆమె సహచరులు, బీజేపీ నాయకులు చిత్రీకరించిన బ్యానర్లను కూడా ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలని ప్రీతిరెడ్డి కలిసిన క్రమంలో ఐటీ సోదాలు అని వదంతులు వ్యాపించడం చర్చనీయాంశంగా మారింది. మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాల జరిగాయని ప్రచారం జరగడంపై ఆయన కోడలు ప్రీతిరెడ్డి క్లారిటీ ఇచ్చారు. కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడకి వచ్చారని ప్రీతిరెడ్డి తెలిపారు.

మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఏమన్నారంటే..

మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాలు జరిగాయని ప్రచారం జరగడంపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి స్పందించారు. ఐటీ అధికారులు తమ ఇళ్లపై సోదాలు చేస్తున్నారనే విషయంలో వాస్తవం లేదని చెప్పుకొచ్చారు. 2022లో పీజీ సీట్ల విషయంలో కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడికి వచ్చారని తెలిపారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నోటీసులు అందజేశారని తెలిపారు. ఉదయం 6 గంటలకు అధికారులు రావడంతో ఐటీ అధికారులుగా కొందరు ప్రచారం చేస్తున్నారని ఇందులో వాస్తవం లేదని మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి పేర్కొన్నారు.

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి: మంత్రి సీతక్క

-మొదటిపేజీ తరువాయి

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూకి సెర్ప్ సీఈవో దివ్యా, దేవరాజన్, డైరెక్టర్ గోపీ, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళా సంఘాల్లో సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుపడుతుందని ఉద్ఘాటించారు. ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగాయంటే.. మహిళలకు ఫ్రీ బస్సు బాగా ఉపయోగపడుతోందని స్పష్టం చేశారు. మహిళలు ఫ్రీ బస్సు ఎక్కడమే కాదని.. మహిళలను బస్సు ఓనర్లను చేసింది తమ ప్రభుత్వమేనని ఉద్ఘాటించారు. పేదరికం తగ్గించకపోతే సమాజంలో అంతరాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు మంత్రి సీతక్క. నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు చేరే విధంగా అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు. అనర్హులు పెన్షన్ తీసుకుంటే పేదవారికి అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. సాంకేతిక కారణాలతో పింఛన్లు ఆలస్యం అయితే ముందే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫేషియల్ రికగ్నైజేషన్ ద్వారా అర్హులకే పింఛన్లు అందుతోందని స్పష్టం చేశారు. ప్రతీ నెల రూ.1000 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షనే చేయూత అని.. అదే వారి ధైర్యమని ఉద్ఘాటించారు. ఈ క్రెడిట్ అంతా ఐఏఎస్ దివ్యాకే దక్కుతుందని... అలాగే ప్రతీ అధికారి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అధికారులూ పెన్షనర్ల కష్ట సుఖాలు తెలుసుకోవాలని..మానవ సేవే మాధవ సేవ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

